క్లుప్తంగా

కార్యసిద్ధి ఆంజనేయునికి పూజలు



పూజలందుకుంటున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని ఫాజుల్‌బాగ్ పేటలో సంజీవనీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రక్తదానం స్ఫూర్తిదాయకం



రక్తదానం చేస్తున్న యువత

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని గొంటివీధిలో జిల్లా డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ భవనంలో అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 40 మంది యువత రక్తదానం చేయడంతో వారికి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు బి.మధు, తైక్వాండో శ్రీను, న్యూశ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు ప్రతినిధి టి.మణికంఠ, సంఘ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, అనిల్‌కుమార్, కార్యదర్శులు సతీష్, పద్మభూషణ్, సాయి, బాలాజీ, ట్రెజరర్ ఉమామహేశ్వర్ రెడ్డి, సభ్యులు గోపాలరావు, బ్రహ్మజీ, జె.ఎస్.రాజు, పి.శేషు, హిమశేఖర్, మణికుమార్, సురేష్‌కుమార్, గౌరీశంకర్, నాగరాజు, శ్రీను, గణపతిరావు, భవానీశంకర్, అనిల్ ప్రసాద్ పాల్గొన్నారు.


విజయగణపతికి విశేష పూజలు



ప్రత్యేక అలంకరణలో విజయగణపతి

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న విజయగణపతి ఆలయంలో మార్గశిర మంగళవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మీసాల సత్యవతి, తదితరులు

జి.సిగడాం: మూగ జీవాలకు మెరుగైన వైద్యం అందజేస్తున్నామని, పశువైద్యాధికారి ఉప్పాడ సుమన్, ఎంపీపీ మీసాల సత్యవతి అన్నారు. మండలం నడిమివలస గ్రామంలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. పశువుల్లో ఎక్కువగా వచ్చే వ్యాధులపై రైతులకు అవగాహన ఉండాలన్నారు. గాలికుంటు వ్యాధి టీకాలు వేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామని పశువైద్యాధికారి తెలిపారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, వెటర్నీ అసిస్టెంట్లు ఆర్.కల్పన, ఎల్.రంగారావు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

6న మార్కెట్ ఆశీలు వసూలుకు వేలం

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): నగరపాలక సంస్థ పరిధిలో మార్కెట్, రోడ్లు మార్జిన్స్‌లో 2024–25 ఆర్థిక సంవత్సరానికి ఆశీలు వసూలు చేసుకునే నిమిత్తం ఏజెన్సీ ఎంపికకు ఈ నెల 6న ఉదయం 10.30 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కమిషనర్ చల్ల ఓబులేసు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బహిరంగ వేలంలో పాల్గొనదలచినవారు సాల్వెన్సీ రూ.10 లక్షలు, డిపాజిట్ రూ.3లక్షలు చెల్లించాలని కోరారు. ఏడు విలీన పంచాయతీలను కలుపుకొని 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు ఆశీలు వసూలు చేసుకునేందుకు హక్కులు కల్పిస్తామని పేర్కొన్నారు.

అవ్వాతాతల్లో ఆనందం

- నూతన సంవత్సర కానుకగా వైఎస్సార్ పింఛన్ కానుక పెంపు
- మాట నిలబెట్టుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.3000 పింఛన్ మొత్తం అందజేయనుంది. నూతన సంవత్సర కానుకగా ఈ పింఛన్ మొత్తం పెరగనుంది. గత టీడీపీ ప్రభుత్వం రూ.1000 పింఛన్ అందజేయగా.. వైఎస్సార్‌సీపీ అధికారంలో వచ్చిన తర్వాత రూ.2250 నుంచి రూ.3,000 వేల వరకు పెంచారు. గ్రామ, వార్డు వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటింటికీ వెళ్లి పింఛన్ అందజేస్తున్నారు.



కుశాలపురంలో పింఛన్ అందజేస్తున్న గ్రామ వలంటీర్ మధు (ఫైల్)

ఎచ్చెర్ల మండలంలో అందజేస్తున్న పింఛన్ల వివరాలు..

పింఛన్ రకం	పింఛన్ల సంఖ్య	మొత్తం
వృద్ధాప్య పింఛన్లు	6340	రూ. 1,74,35,000
అభయాస్తం పింఛన్లు	207	రూ. 1,03,500
చేనేత కార్మికులు పింఛన్లు	130	రూ.3,57,500
దివ్యాంగ పింఛన్లు (80 శాతం లోపు)	307	రూ.9,21,000
దివ్యాంగ పింఛన్లు (80 శాతం కంటే ఎక్కువ)	1141	రూ.3,42,3000
వితంతు పింఛన్లు	2858	రూ.78,59,500
టెడ్డీ టాపర్స్	209	రూ.5,74,750
మత్స్యకారులు	295	రూ.8,11,250
ఒంటరి మహిళలు	464	రూ. 12,76,000
ట్రెడిషనల్ కొలాబరస్	27	రూ.74,250
డప్పు కళాకారులు	90	రూ.2,70,000
వృద్ధ కళాకారులు	14	రూ.42,000

ఈ నెల నుంచి అన్ని రకాలు పింఛన్లు కొత్తవి 91 మంజూరయ్యాయి. ఈ పింఛన్లు అందజేయనున్నారు.

ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు



ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సీఎం జగన్ మోహన్ రెడ్డి నిలబెట్టుకున్నారు. గ్రామ వలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా అర్హులను గుర్తించి పింఛన్ అందజేస్తున్నారు. పింఛన్ పెరగటం ఆనందంగా ఉంది. పింఛన్ కోసం అర్హత ఉంటే చాలు మంజూరు చేస్తున్నారు.

– రాధ, వితంతు పింఛన్ లబ్ధిదారు, ఫరీదుపేట

జగనన్న రుణం తీర్చుకుంటాం..



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సాయానికి రుణం తీర్చుకుంటాం. సీఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు రూ.3000 పింఛన్ చేస్తున్నారు. ప్రతీ సంక్షేమ పథకం అర్హత ఆధారంగా అందజేస్తున్నారు. గతంలో పింఛన్ తీసుకునేందుకు ఎన్నో రోజులు పట్టేది. ప్రస్తుతం ఇంటికే తెచ్చి పింఛన్ అందజేస్తున్నారు.

– సన్యాసమ్మ, వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారు, ఎచ్చెర్ల

ఇంటికి తెచ్చి ఇస్తున్నారు..



సీఎం జగన్ ఇచ్చిన మాట మేరకు అన్ని రకాలు పింఛన్లు పెంచి అమలు చేస్తున్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది. సీఎం జగన్ సంక్షేమ పాలన అందిస్తున్నారు. గతంలో అనేకసార్లు అర్హులు జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. ఇంటికి తెచ్చి పింఛన్లు అందజేస్తున్నారు.

– జి.సహదేవుడు, దివ్యాంగ పింఛన్ లబ్ధిదారుడు, చిలకపాలెం

ఈవీఎంల పనితీరుపై అవగాహన



ఈవీఎంలు, వీవీప్యాడ్‌ల పనితీరును పరిశీలిస్తున్న ఎస్‌డీసీ పద్మావతి

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గంలోని 309 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ అమూల్యమైన ఓటు వేయడం ఎలా అనే అంశంపై గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామని ఎచ్చెర్ల నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.పద్మావతి తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈవీఎంలు, వీవీప్యాడ్‌లు ప్రదర్శించి వాటి పనితీరును వివరించారు. గ్రామాల్లో బీఎల్వోలు, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. 18 ఏళ్లు నిండిన యువత ఓట్లు నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. కొత్త ఓటర్ల నమోదుకు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. తొలగింపులు, చేర్పులు, మార్పులు ఉండవని, తుది జాబితా ఈ నెల 22న ప్రదర్శించడం జరుగుతుందన్నారు. రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల, జి.సిగడాం తహసీల్దార్లు సనపల కిరణ్‌కుమార్, దిలీప్ చక్రవర్తి, టి.సత్యనారాయణ, పప్పల వేణుగోపాల్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జి.కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల్లోనే మెరుగైన వైద్యం



మెట్టవలసలో జగనన్న సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా నోడల్ అధికారి సురేష్ చంద్

జి.సిగడాం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాంగా నిర్వహిస్తున్న రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 331 మంది ప్రత్యేక వైద్యులతో రోగులకు పరీక్షలు చేయిస్తున్నామని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ సురేష్ చంద్ వెల్లడించారు. మెట్టవలస సచివాలయం ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని సచివాలయాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, ఎంపీడీఓ కె.నిర్మల, వైద్యులు బుడుమూరు యశ్వంత్, సర్పంచ్ కామోదుల ఆరుద్ర, ఎంపీటీసీ సభ్యురాలు బెవర విజయలక్ష్మి, ఈఓపీఆర్డీ ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంత సీతారాంపురంలో పశువిజ్ఞాన బడి



మాట్లాడుతున్న పశుసంవర్ధక శాఖ డీడీ జగన్నాథరావు

ఎచ్చెర్ల క్యాంపస్: రైతులు తమ ఇంటి వద్ద పాడి పశువులు, పెరటికోళ్ల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వటం వల్ల మంచి ఆదాయం పొందవచ్చని పశుసంవర్థకశాఖ డీడీ డాక్టర్ జగన్నాథరావు అన్నారు. సంతసీతారాంపురం గ్రామంలో మంగళవారం పశువిజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. పశువులకు వచ్చే వ్యాధులు, నివారణాచర్యలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ రాయితీలు, పథకాలు, బీమా వంటివి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాడి ఆవుల పెంపకం వల్ల కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగవుతుందన్నారు. ఒకటి, రెండు పాడి ఆవులు పెంచటం, పెరటికోళ్ల పెంచడం వల్ల మహిళలు ఉపాధి పొందవచ్చన్నారు. ప్రధానంగా స్వయం ఉపాధి సంఘాల మహిళలు పాడి ఆవులు పెంపకానికి ముందుకు రావాలన్నారు. ఏడీలు ఆనందరావు, వీఏఎస్ రమణ, వెటర్నరీ అసిస్టెంట్ ఈశ్వర్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు దుంప చిన్నారెడ్డి పాల్గొన్నారు.

డీఈఓను కలిసిన బీటీఎస్ ప్రతినిధులు



డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న బీటీఎస్ నాయకులు

శ్రీకాకుళం న్యూకాలనీ:

దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయినిగా, చదువుల తల్లిగా కీర్తిపొందిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం డీఈవో కె.వెంకటేశ్వరరావుకు బీటీఎస్ సంఘ జిల్లా అధ్యక్షుడు పేకేటి రామారావు, ప్రధాన కార్యదర్శి పడాల ప్రతాప్‌కుమార్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ నెల 3న పూలే జయంతి వేడుకలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా టీచర్స్ డేగా ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆరోజు విశేషంగా సేవలు అందిస్తున్న మహిళా టీచర్లకు సత్కరించడం వంటివి గతంలో చేసేవారని.. అయితే కోవిడ్ అనంతరం మహిళా టీచర్స్‌డేను నిర్వహించలేదని, కనీసం ఈ ఏడాది నుంచైనా పునఃప్రారంభించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన డీఈవో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

జాతర ఏర్పాట్లు పరిశీలన



భద్రహంకాళి అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: కోటపాలెంలోని భద్రహంకాళీ అమ్మవారు జాతరను ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ తెలిపారు. అమ్మవారి ఆలయ వద్ద మంగళవారం ఆలయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మూడు రోజులపాటు జరిగే జాతరను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. జాతరకు విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జెడ్పీటీసీ టొంపల సీతారాం, కోటపాలెం, పాతర్లపల్లి సర్పంచ్‌లు గొర్లె జగదీష్, రాధకృష్ణ, కోటపాలెం ఎంపీటీసీ సుంకరి కిశోర్, వైఎస్సార్‌సీపీ నాయకులు మైలపల్లి కామరాజు, చిల్ల వెంకటరెడ్డి, మాగుపల్లి రాములు, కరిమి రామకోటి, గొర్లె శోభనాథ్ నాయుడు, చౌదరి రాము, జోగ శ్రీను, భక్తులు పాల్గొన్నారు.

బూరాడ కుటుంబానికి ఎంపీ బెల్లాన పరామర్శ



బూరాడ కుటుంబాన్ని పరామర్శిస్తున్న విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

జి.సిగడాం: వాండ్రంగి గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల కమిటీ మాజీ అధ్యక్షుడు, ఎంపీటీసీ బూరాడ వెంకటరమణ తల్లి ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పరామర్శించారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ సాకేటి నాగరాజు, బుడారి లక్ష్మణరావు, చిత్తిరి మోహన్, దారపోయిన ధర్మారావ్, డబ్బాడ రామారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు దంపలా రంగారావు, చింత మల్లేశ్వరరావు ఉన్నారు.

మహిళ అదృశ్యం

మహిళా డైస్: నగరంలోని గుణపాలెం వీధికి చెందిన ఓ వ్యక్తి తన భార్య కనిపించడం లేదని ఒకటో పట్టణ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఎస్ఐ బదివాడ గణేష్ చెప్పిన వివరాల మేరకు.. నగరపాలక సంస్థలో ఒప్పంద కార్మికుని పనిచేస్తున్న ఎస్.సురేష్‌బాబుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆమె ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో వెయిటర్‌గా పనిచేస్తోంది. ఈనెల 29న డ్యూటీకి వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల ఇళ్లలో వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

జగనన్న సురక్ష.. ప్రజలకు రక్ష



రణస్థలం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకువచ్చిన జగనన్న ఆరోగ్య రక్ష ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి రక్షగా నిలిచిందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. కృష్ణాపురం గ్రామ సచివాలయ పరిధిలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సురక్ష ద్వారా విలువైన మందులు ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, నాయకులు మైలపల్లి కామరాజు, చిల్ల వెంకటరెడ్డి, గొర్లె అప్పలనర్సునాయుడు, గొర్లె అప్పలనాయుడు, కృష్ణాపురం సర్పంచ్ కంబవు రామిరెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ దుర్గారావు, ఎంపీడీఓ బి.వి.రమణమూర్తి పాల్గొన్నారు.

గార: జగనన్న ఆరోగ్య సురక్ష సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ అన్నారు. మంగళవారం అంపోలు–3 సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. గతేడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో దాదాపు 50 రోజుల పాటు అన్ని సచివాలయాల్లో ఆరోగ్య సురక్ష శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. దీనిపై ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. అవసరమైన వారిని నెట్‌వర్క్ ఆసుపత్రులకు పంపించి ఉచిత వైద్య సేవలందించేలా ప్రణాళిక అమలు చేసినట్లు చెప్పారు. స్పెషలిస్ట్ డాక్టర్లు బాధ్యతలు అప్పగించామన్నారు. ఇళ్లల్లో ఉన్న దీర్ఘకాలిక రోగులకు, గర్భిణులు, బాలింతలతో పాటు ప్రసవానంతరం శిశు సంరక్షణ సేవలు, అన్ని వయసుల వారికి ఆరోగ్య సమస్యలపై వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో టీడీపీ ఎస్ దైవర్త గొండు కృష్ణమూర్తి, ఎంపీపీ గొండు రఘురామ్, ఎంపీడీఓ సంజీవ రమణయ్య, సర్పంచ్ గొండు జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బీఎస్ కాలనీ అభివృద్ధికి కృషి



రోడ్డు ప్రారంభోత్సవ శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఎల్‌బీఎస్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. కాలనీలో రూ 9.61లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో భాగంగా సంక్షేమ, అభివృద్ధి పనులను పూర్తిచేస్తున్నామన్నారు. ప్రజల డబ్బులను వృథా చేస్తున్నారని ఎల్లోమీడియా, ప్రతిపక్ష నాయకులు దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. ప్రజల జీవనప్రమాణాలు పెంచాల్సిన గత ప్రభుత్వాలు విస్మరించాయని, ఇప్పుడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చల్ల ఓబులేసు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, ఎల్‌బీఎస్ కాలనీ అధ్యక్షుడు ద్వారపు అజిత్, అరసవల్లి సూర్యనారాయణస్వామి పాలకమండలి సభ్యులు ద్వారపు అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముని అక్షింతల పంపిణీ



అక్షింతలు పంపిణీ చేస్తున్న క్షత్రియ సమాజ్ ప్రతినిధులు

శ్రీకాకుళం కల్చరల్:

నగరంలోని రంగిరీజువీధిలో మంగళవారం అయోధ్య రాముని అక్షింతలను పంపిణీ చేశారు. అయోధ్య భవానీదేవి ఆలయానికి విశ్వహిందూ పరిషత్ ద్వారా వచ్చిన అక్షింతలను భావసార క్షత్రియ సమాజ్ సభ్యులు ప్యాకెట్లలో సిద్ధం చేసి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్షత్రియ సమాజ్ ప్రతినిధులు జి.బాలాజీ, కె.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

5న ఆదివాసీ సదస్సు

మందస: మండలంలో గిరిజన ప్రాంతమైన కొండలోగాంలో ఈ నెల 5న జరిగే ఆదివాసీ సదస్సును విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. కొండలోగాంలోని నవర చిలకమ్మ స్మారక స్థూపం వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటయోధులు, ఆదివాసీ వీరవనిత నవర చిలకమ్మ 28వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 5న గిరిజన హక్కులు, చట్టాలు, 5, 6 షెడ్యూల్ తదితర సమస్యలపై చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. సదస్సులో ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లాస్థాయి నాయకులు పాల్గొంటారని, ఆరుబోయిన సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఉంటాయని తెలిపారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాలు, ఆదివాసీ నాయకులు పి.కుసుమ, సార జగన్, దాపాక మాధవరావు, జె.అప్పయ్య, ఎస్.నారాయణ, ఎస్.గణేశ్, ఎస్.చంద్రక, శేఖర్, రాజారావు, ఎస్.సొంబ్ర, జోగారావు పాల్గొన్నారు.

5న జాబ్‌మేళా..

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 5వ తేదీన నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సూచనల మేరకు స్కిల్‌డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య కోరారు. నరసన్నపేటలో మంగళవారం జాబ్ మేళాకు సంబంధించి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ నిరుద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇటువంటి జాబ్ మేళాలు వినియోగించుకోవాలన్నారు. పలు కంపెనీలు హాజరవుతాయని, జాబ్ మేళాకు రావాలన్నారని తెలిపారు. ఆన్‌లైన్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ మేనేజర్ టీబీ సాయి శ్రీనివాస్, హెచ్‌ఆర్‌ఎంఎస్ నందిగాం శ్రీనివాస్, ఢిల్లీశ్వరరావు ఉన్నారు.

ఎస్‌ఎస్‌సీ మోడల్ పేపర్లు ఆవిష్కరణ

వజ్రపుకొత్తూరు: పదో తరగతి విద్యార్థులకు అవసరమైన ఎస్ఎస్‌సీ మోడల్ పేపర్స్ పుస్తకాన్ని మంగళవారం ఎంఈఓ డి.దాసరిధ ఆవిష్కరించారు. సనపల రాధాకాంత్ చైర్మన్‌గా ఏర్పాటైన కస్పయ్య మాస్టర్ ఎడ్యుకేషనల్ ఛారిటీ సంస్థ రూ.లక్ష వ్యయంతో ఈ పుస్తకాలు ముద్రించారు. నియోజకవర్గంలో 1200 మంది విద్యార్థులకు వీటిని అందిస్తున్నట్లు తెలిపారు. హుకుంపేట ఉన్నత పాఠశాలలో హెచ్ఎం లక్ష్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి కింతలి సుజాత, కోశాధికారి కె.జయరాం, ఉపాధ్యక్షుడు కె.సంజయ్, ఉపాధ్యాయులు సీహెచ్.సుగుణ, అంజనీకుమార్, లోకేష్, జగదీష్, యూటీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బ్రాహ్మణతర్లా విద్యార్థిని ప్రతిభ



త్రివేణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పలాస: మండలంలోని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని టి.త్రివేణి ప్రకృతిని గురువు అనే అంశంపై జరిగిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానం లభించింది. శ్రీసత్యసాయి సేవా సంస్థలు నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభను కనబరిచినందుకు ఆమెను పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.వైకుంఠరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.